GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 350 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం : ఆగస్టు-12-2024 | పేజీలు : 3

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జ్‌లు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

# సీతారామ పంప్ హౌస్ ట్రయల్ రన్ విజయవంతం

- ప్రారంభించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- 104కిలోమీటర్లు వరకు గోదావరి నీరు :మంత్రి తుమ్మల
- చిరకాల వాంఛ నేర వేరింది :మంత్రి పొంగులేటి

**టీ మీడియా,అగస్ట్ 11, ముల్కల పల్లి (భద్రాద్రి కొత్త గూడెం ):**

సీతారామ ఎత్తిపోతల పథకం లో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెంలో నిర్మించిన రెండవ పంప్ హౌస్ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచారం, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ప్రారంభం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా మంత్రి ఉత్తమ్ బటన్ నొక్కి పంప్ హౌస్ ట్రయల్ రన్ నిర్వహించారు. అనంతరం మంత్రులు విలేకరుల సమావేశంనిర్వహించారు.





## 104కిలోమీటర్లు వరకు గోదావరి నీరు :మంత్రి తుమ్మల

ఈ సందర్భంగా వ్యవసాయ, సహకార,చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో గోదావరి జలాలను ఉపయోగించాలని ఉద్దేశంతో 2017 న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన నిర్వహించామని తెలిపారు. మొదటి ఐదు సంవత్సరాలు పని పనులు బాగానే నడిచిన తరువాతే ఐదు సంవత్సరాలు నత్త నడకన సాగాయని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా కొత్తూరు, ఆర్కే రంగాపురం, పూసుకుడం మూడు పంప్ హౌస్ ల ద్వారా గోదావరి జలాలను 104 కిలోమీటర్ల వరకు తీసుకువెళ్ల గలిగాం అని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 9.8 కిలోమీటర్ల దగ్గర మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మల చెరువుకి పనులు జరుగుతున్నాయని,దానికి కొంత భూసేకరణ మరియు కెనాల్ పనులు పూర్తి చేస్తే అక్కడ సుమారు 15,795 ఎకరాలకు అశ్వాపురం మండలంలో సాగులోకి వస్తుందని తెలిపారు. 74వ కిలోమీటర్ వద్ద 38 వేల ఎకరాల కు సాగునీరు దించే అవకాశం ఉందని, దీనికి కూడా భూసేకరణ పూర్తి చేస్తే ఈ సంవత్సరం వచ్చే సీజన్ కల్లా పూర్తి చేస్తే సాగులోకి వస్తుందని తెలిపారు. 74 కిలోమీటర్ల నుంచి 98వ కిలోమీటర్ వరకు రెండవ ప్యాకేజీ లో 34 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని 380 కోట్లు ఖర్చు పెట్టాలని, దీనికిగాను త్వరగా భూసేకరణ మరియు టెండర్లు పూర్తి చేయడం ద్వారా పైభాగానికి సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. 102 కిలోమీటర్ల వద్ద రాజీవ్ లింకు కెనాల్ ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి తర్వాత మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అది కేవలం సాగర్ కు నీరు ఇబ్బంది వచ్చినప్పుడు గోదావరి జలాలను వాడుకోవడానికి ఉపయోగపడుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో లక్ష ఇరవై వేల ఎకరాల పైన మీడియం ప్రాజెక్ట్ లైన వైరా లంకసాగర్ నాగార్జునసాగర్ ఆయకట్టులకు నీరు ఇవ్వచ్చు అని మంత్రి తెలిపారు.



## చారిత్మక రోజు :మంత్రి ఉత్తమ్

## ప్రజల చిరకాల వాంఛ నేర వేరింది :మంత్రి పొంగులేటి

రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు మరియు మూడు లిఫ్ట్ పంపుల ట్రైలర్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. జలయజ్ఞంలో భాగంగా నాడు దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దాన్ని గత ప్రభుత్వం రిలీజ్ అయిన పేరుతో సుమారు తొమ్మిది రెట్ల అధిక విషయంతో 18 వేలకోట్ల వ్యయంతో మొదలుపెట్టి దానికి తల తోక రెండు తెలియకుండా, అక్కడ ఒక గుంట ఇక్కడ ఒక గుంట తొవ్వుకుంటూ పోతే ఈ ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత వాటి అన్నింటినీ సరిచేసి దీనిలో మొదటి ప్రాధాన్యత దేనికి ఇస్తే బాగుంటుంది, అనిసుమారు 8000 కోట్ల పైన గత ప్రభుత్వం నిరుపేయోగంగా ఖర్చుపెట్టిన ప్రజల డబ్బును ప్రజలకు ఉపయోగపడే విధంగా సరిచేసి రాబోయే కొద్ది రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు.పినపాక,అశ్వరావుపేట,సత్తుపల్లి, మధిర, వైరా,పాలేరు, ఖమ్మం నియోజకవర్గంలోని ఒక మండలం ఈ ప్రాంతాలన్నింటికీ ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకేవలం భద్రాచలం మరియు ఇల్లందు నియోజకవర్గాలకు సాగునీరు అందేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ మరియు భూసేకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి వచ్చే సీజన్ కల్లా సాగునీరు అందించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు.

## చారిత్మక రోజు :మంత్రి ఉత్తమ్

నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూలిఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఇది చారిత్రాత్మక రోజు అని ఎన్నో దశాబ్దాల నుండి గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని కొన్ని లక్షల ఎకరాల లో పారటానికి ఇది ముందు అడుగు గా భావిస్తున్నానని అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కువ కట్టుకు తక్కువ ఖర్చుతో నీరు అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వం యొక్క లక్ష్యం ప్రతి ఏడాది 6 నుండి 6:30 లక్షల కొత్త ఏర్పాటు చేయడమని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు కాలంలో పై నుండి 35 లక్షల కొత్త ఆయకట్టుకు నీరు అందించడమే మా ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు బట్టి విక్రమార్క మరియు క్యాబినెట్ మంత్రుల ముఖ్య లక్ష్యం అని తెలిపారు. దీనిలో భాగంగానే ఈరోజు సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ట్రైలర్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా రెండు మరియు మూడు పంప్ హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,అదే రోజు వైరాలో నిర్వహించే బహిరంగ సభలో రైతు రుణమాఫీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు రైతు రుణాలు రైతులకు చెక్కులు అందించే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సీతారామ ప్రాజెక్టుకు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నీటి కేటాయింపులు జరగలేదని, అనేక ఆటంకాలు ఉన్నప్పటికీ మా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరిపి గోదావరి జలాల నుండి 67 టీఎంసీల నీరును సీతారామ ప్రాజెక్టుకు కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఇది చివరి దశలో ఉన్నదని 10 నుండి 15 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నుండి మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వల శ్రీనివాస్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాహుల్ బొజ్జ ఐఏఎస్ నీ టిపారుదుల శాఖ సెక్రెటరీ, ప్రశాంత్ జీవన్ పాటిల్ స్పెషల్ సెక్రటరీ నీటిపారుదల శాఖ,ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్,చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, ఎస్సీ కొత్తగూడెం ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ భద్రాచలం వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర గేటు కొట్టుకుపోవడం దురదృష్టకరం

- కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్

**టీ మీడియా, ఆగస్టు 11, రాయదుర్గం :**

తుంగభద్ర రిజర్వాయర్ 19వ నంబర్ గేటు నదిలో కొట్టుకుపోవడం దురదృష్టకరమని కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ చెప్పారు. ఆదివారం ఆయన తుంగభద్ర ప్రాజెక్టు సందర్శించి 19వ గేటు వద్ద నదిలో వెళ్లే నీటి ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. తుంగభద్ర బోర్డు ప్రత్యామ్నాయ బోర్డు ఏర్పాటు, రిజర్వాయర్లు నీటి పరిరక్షణ చర్యల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శనివారం రాత్రి తుంగభద్ర ప్రాజెక్టు గేటు నదిలో కొట్టుకుపోవడం దురదృష్టకరం అన్నారు. కరువు సీమ వరప్రసాధిని మరియు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలకు సాగు మరియు త్రాగునీరు అందించే తుంగభద్ర రిజర్వాయర్ ఈసారి ముందుగానే నీరు వచ్చి జూలై నెలలోనే నిండి ఉండడం ఈ ప్రాంత ప్రజలు రైతుల్లో ఆనందం నింపిందన్నారు. ఈసారి త్రాగునీటికి, సాగునీటికి ఢోకా ఉండదని అనుకున్న తరుణంలో రిజర్వాయర్ 19వ గేటు కొట్టుకుపోవడం ఆందోళనకరం అన్నారు. ఈ గేటు నుండి 30 వేల క్యూసెక్కుల నీరు నదిలోకి వెళ్తున్నట్లు చెప్పారు. దీని ఒత్తిడి తగ్గించేందుకు అధికారులు ఇతర గేట్ల ద్వారా 90 వేల క్యూసెక్కుల నీటిని నదిలోకి వదిలినట్లు చెప్పారు. కనీసం 64 టీఎంసీల నీరైన రిజర్వాయర్లో నిల్వ ఉండేలా అధికారులు ప్రయత్నిస్తుంటే 50 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. వీలైనంత ఎక్కువ నీరు రిజర్వాయర్లో నిలుపుకోవాలని తాము అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. గేటు కొట్టుకుపోవడం మానవతప్పిదమైతే ఇంతకంటే నేరం, ఘోరం మరొకటి ఉండదన్నారు. తుంగభద్ర బోర్డు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉందని, ఈ ఏడాది కూడా రిజర్వాయర్ వార్షిక తనిఖీ జరిగిందని అన్నారు. అన్ని గేట్లు బాగున్నాయని నిపుణులు చెప్పినట్లు తెలిపారు. అయితే గేట్లను లాగే పుల్లింగ్ చైన్ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల గేటు తెగిపోయి ఉండవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవులను టీబీ డ్యాం గేటు పరిరక్షణ విషయమై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. తక్షణం ప్రత్యామ్నాయ గేటు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్య నాయుడు 4 అడుగులకు ఒకటి చొప్పున దశలవారీగా గేటు ఏర్పాటు చేసేందుకు డిజైన్ రూపొందించి ప్రభుత్వానికి బోర్డుకు ఇచ్చినట్లు చెప్పారు .గేటు కొట్టుకుపోయే ఘటనపై విచారణ జరపాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తుంగభద్ర బోర్డు అధికారులను కోరారు.



# మహారాష్ట్రలో ఆ ఇరునేతల మధ్య విభేదాలు

- అర్థరాత్రి ఉద్రిక్త వాతావరణం..

**టీ మీడియా, ఆగస్టు 11, ముంబయి:**





మహారాష్ట్రలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శివసేన పార్టీ అధినేత ఉద్దవ్ థాక్రే కాన్వాయ్?ని అడ్డుకున్నారు కొందరు ఎంఎన్ఎస్ కార్యకర్తలు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. మహారాష్ట్రలోని థానేలో అర్థరాత్రి ఉద్దవ్ థాక్రే వర్సెస్ రాజ్ థాక్రే వర్గాల మధ్య స్వల్ప ఘర్షణలు చెలరేగాయి. ఉద్దవ్ థాక్రే కాన్వాయ్?ను అడ్డుకున్నఎంఎన్ఎస్ కార్యకర్తలు కొబ్బరికాయలు విసిరారు. ఇదిలా ఉంటే.. ఆగస్ట్ 9న రాజ్ థాక్రే కాన్వాయ్?పై ఉద్దవ్ వర్గం దాడికి ప్రయత్నించింది.దీనికి ప్రతిగా ఆగస్ట్ 10 అర్థరాత్రి ఉద్దవ్ థాక్రే కాన్వాయ్?ను అడ్డుకుని ఆందోళనకు దిగారు రాజ్ థాక్రే వర్గానికి చెందిన కొందరు కార్యకర్తలు. దీంతో థానే నగరంలో కాసేపు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీనిపై స్పందించిన పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరు పార్టీల శ్రేణులను అడ్డుకుని 50 మంది నిరసనకారులను అరెస్ట్ చేశారు. ఈ అల్లర్లలో అధిక శాతం మహిళలు పాల్గొన్నారు. వారందరినీ పోలీసులు ప్రత్యేక వాహనంలో స్టేషన్?కు తరలించారు. ఇదిలా ఉంటే ఈ ఘర్షణ వాతావరణానికి దారితీసిన పరిస్థితులపై అటు ఉద్దవ్ థాక్రే, ఇటు రాజ్ థాక్రే నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి స్పందన రాలేదు.

# ఎదుటివారి మనసు గెలవడం ముఖ్యం

- జాతి భవిష్యత్తుకు గొప్పగా ఉపయోగపడాలి
- మోహన్ బాబు యూనివర్సిటీ స్నాతకోత్సవంలో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క

**టీ మీడియా, ఆగస్టు 11, తిరుపతి :**





శ్రీ సాయినాథ్ నగర్ లో ఏర్పాటుచేసిన మోహన్ బాబు యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలు అందించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఇంతకాలం తల్లిదండ్రులు ఆర్థికంగా సపోర్ట్ చేయడంతో మీ విద్యాభ్యాసం కొనసాగింది.. ఇకనుంచి మీ జీవితంలో కొత్త అధ్యాయాలు ప్రారంభమవుతాయి. మీ మీద తల్లిదండ్రులు మా అందరి కోరిక మేరకు జాతి భవిష్యత్తుకు గొప్పగా ఉపయోగపడాలి మీరు విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. మీరు సాధించిన సర్టిఫికెట్లతో ఏ స్థానంలో ఉన్న మీతో పాటు పదిమందికి ఉపయోగపడేలా మీ జీవితం ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఒక్కడిగా బతకడం గొప్ప విషయం కాదు మనం బతుకుతూ 10 మందిని బతికించడం చాలా గొప్ప విషయం అన్నారు.పోటీ ప్రపంచంలో ఎదుటివారిని ఓడించడం కష్టమైన పని కాదు%ా% ఎదుటివారిని ఓడించి గెలవడం ఒకటే ముఖ్యం కాదు. ఎదుటివారి మనసు గెలవడం ముఖ్యం మనం ఎంతమంది ఎదుటివారి మనసు గెలుస్తున్నాం, టీం స్పిరిట్ తో మనం ఎంతమందిని ముందుకు తీసుకుపోగలుగుతున్నాం అన్న ఆలోచన మీకు అద్భుత విజయాలను సాధించి పెడుతుందని హితబోధ చేశారు. మీతో పాటు పనిచేసే, మీ కింద పనిచేసే వారు సరైన మార్గాల్లో నడిపిస్తూ వాళ్ల గెలుపునకు ఇచ్చే సూచనలు మీ గెలుపునకు దోహదం చేయడమే కాదు వారి గెలుపులో మీ గెలుపు తోడ్పడుతుంది అని భావిస్తే గొప్ప విజయాలు సాధిస్తారని తెలిపారు. మోహన్ బాబు

మిగతా 2లో..

# మాదినేని భారతమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తమ్మినేని

**టీ మీడియా, ఆగస్టు 11,ఖమ్మం సిటీ బ్యూరో :**



సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాతృమూర్తి మాదినేని భారతమ్మ (80 సం.లు) సంస్మరణ సభ కార్యక్రమంలో ఆదివారం ఖమ్మం నగరంలోని ఎన్.ఎస్.పి. క్వార్టర్స్‌లో గల మంచికంటి హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ భారతమ్మ వామపక్ష కుటుంబాల నుండి వచ్చారని, అభ్యుదయ భావాలు కలిగిన ఆమె, పిల్లలను కూడా వామపక్ష భావాలవైపు నడిపించారని, వారి పెద్ద కుమారుడు రమేష్ ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటి సభ్యుడుగా, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తున్నారని తెలిపారు. పార్టీ ఆశయాల సాధన కొరకు వారి కుటుంబ సభ్యులను నడిపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనినవాసరావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, ఎం.ఎ.జబ్బార్, ఆర్. ప్రకాష్, నవీన్‌రెడ్డి, తాళ్ళపల్లి కృష్ణ, మడుపల్లి గోపాల్‌రావు, సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, తల్లాడ మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, తన్నీరు కృష్ణార్జున్‌రావు, మెరుగు రమణ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడం లోఉపాధ్యాయుల పాత్ర కిలకం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హెడ్ మాస్టర్లు , ప్రిన్సిపాల్స్ తో సమీక్షా సమావేశం

**టీ మీడియా, ఆగస్టు 11, కూసుమంచి :**





కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ బడులకు నడచి వచ్చే విద్యార్థులకు తమ పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సైకిళ్ళు కొనిస్తామని మంత్రి తెలిపారు. విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా చూడాలని ఆయన అన్నారు. అవసరమైన పాఠశాలల్లో ఆర్ ఓ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఆరు వందలాది కోట్ల రూపాయలు కేటాయించామని ఆయన చెప్పారు.



12-08-2024న

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు

శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి

పర్యటన వివరాలు



ఉ॥08.00 నేలకొండపల్లి - ముజ్జుగూడెం (బౌద్ధస్థూపం పరిశీలన)

ఉ॥09.30 ఖమ్మం రూరల్ - ఆరెకోడు (సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన)

ఉ॥10.00 ఖమ్మం రూరల్ - ఆరెకోడు తండా (సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన)

ఉ॥10.30 ఖమ్మం రూరల్ - తల్లంపాడు (తల్లంపాడు - పైనంపల్లి ఆర్&బీ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన)

ఉ॥11.30 ఖమ్మం రూరల్ - టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ (ఖరీఫ్ పంటల సాగు మరియు పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశాలు)

తుంబూరు దయాకర్‌రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్

# వైద్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- ప్రభుత్వ ఆస్పత్రుల్లో పర్మినెంట్ వైద్యులను నియమించాలి..
- పారిశుద్ధ్యం మెరుగుపరచాలి..
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**టీ మీడియా, ఆగస్టు 11,ఖమ్మం సిటీ బ్యూరో :**
వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, ఫలితంగానే జిల్లాలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ తర్వాత జిల్లాలోనే అత్యధిక డెంగీ కేసులు నమోదవుతున్నా.. హైరిస్క్ జోన్ గా ప్రకటించినా ప్రభుత్వం ఆ స్థాయిలో వైద్య సేవలు అందించడం లేదని మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ తో కలిసి ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 12 వేల నమూనాలు సేకరిస్తే 300 మందికి డెంగ్యూ జ్వరముగా నిర్ధారణ అయిందన్నారు. కానీ అనధికారికంగా వెయ్యికి పైగా కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఆదివాసీ గ్రామాలు, తండాలు, ఊళ్ళకు ఊళ్ళు జ్వరాల బారిన పడుతున్నాయన్నారు. అనేకమంది ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. కూసుమంచి మండలం కేశవాపురం, రఘునాథపాలెం లోని వేపకుంట్ల, తిరుమలాయపాలెం తదితర మండలాల్లో ఊరంతా జ్వర పీడితులే ఉన్నట్లు వివరించారు.

**మందులు, సిబ్బంది కొరత..**
ప్రభుత్వ వైద్యశాలల్లో మందులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. చాలా హాస్పిటల్స్‌లో కాంట్రాక్టు డాక్టర్స్‌ను నియమించడంతో పీజీ, పై చదువుల నిమిత్తం దీర్ఘకాలిక సెలవులు పెట్టడం, ఉద్యోగాలకు రాజీనామా చేయడం తదితర కారణాలతో వైద్యుల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన డాక్టర్లను నియమించాలని కోరారు. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా ఉన్న మధిర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించి రెండు నెలలు అవుతున్నా దానిని ప్రారంభించలేదన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో పెచ్చులూడి పడుతున్నాయని తెలిపారు. ఈ ఆస్పత్రిలో ఆరుగురు డాక్టర్లు ఉండగా... 24 గంటల పాటు పనిచేయాల్సిన ఈ ఆసుపత్రిలో సాయంత్రం కాగానే డాక్టర్లు ఎవరూ ఉండటం లేదని ఆరోపించారు. స్థానిక ఇటుక బట్టీలలో పనిచేసే ఆదివాసీ మహిళ మొన్న ఈ ఆసుపత్రికి వస్తే నర్సే కాన్పు చేసినట్లు చెప్పారు. ఆరుగురు డాక్టర్లు ఉంటే నర్సు వైద్యం చేయాల్సి వచ్చిందంటే.. వైద్య ఆరోగ్య శాఖ నుంచి పర్యవేక్షణ లోపమే కారణమని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాల లేమితో జ్వరానికి ప్రయివేటుగా వైద్యం చేయించుకుంటే రూ. 20వేల నుంచి రూ. లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.

**వెంటాడుతున్న పారిశుధ్య సమస్య**
అనేక గ్రామాలు, ఆసుపత్రుల్లో పారిశుధ్య సమస్య వెంటాడుతోందన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో 500 మంది అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించాల్సి ఉందన్నారు. చాలా పంచాయతీలలో వర్కర్లకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని చెప్పారు. బ్లీచింగ్ చేయడానికి కూడా నిధులు ఇవ్వడం లేదని తెలిపారు. మొన్నటి బడ్జెట్లో వైద్యానికి నిధులు తగ్గించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మినహా ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని ఆరోపించారు.

**హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి..**
హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ఊరూరా వైద్య శిబిరాలు నిర్వహించాలని నున్నా నాగేశ్వరరావు కోరారు. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి మందుల కొరత లేకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని తక్షణం వాటిని విడుదల చేయాలని కోరారు.

## ఎదుటివారి మనసు గెలవడం ముఖ్యం




(మొదటిపేజీ తరువాయి..)
యూనివర్సిటీని మొదటిసారి సందర్శించాను. ఇప్పటివరకు వినడమే కానీ చూడలేదు. అద్భుతంగా ఒక మానస సరోవరంలా ఉంది. నైతిక విధానం ఎలా ఉండాలో ప్రతి విద్యార్థికి విద్యాబోధనలో భాగంగా చేయడం అభినందనీయం. ప్రొఫెసర్ కి, టీచర్ కి విద్యార్థికి మధ్య పర్సనల్ బ్యాండేజ్ లేకుండా పోతున్న సమయంలో ఇక్కడ అందించేది కేవలం పర్సనల్ బ్యాండేజ్ అని తెలుసుకొని సంతోషిస్తున్నాను. భారతీయ సంస్కృతిలోని గురుకులాల బాండేజ్ విధానం ఉన్న యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవానికి నేను ముఖ్య అతిథిగా రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

**ఇప్పటికీ గ్లామర్ క్వీన్.. నటనలో సాటిలేరు..**
ఎన్ని విజయాలు సాధించిన గతాన్ని మర్చిపోకుండా వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకుంటూ మోహన్ బాబు గారు ముందుకు వెళ్తున్నారు. భారత రాజ్యాంగంలోని సమానత్వం, సౌభ్రాతృత్వం అంశాలను ముందుకు తీసుకుపోయేందుకు మోహన్ బాబు ప్రయత్నిస్తున్నారని అభినందించారు. జీవితంలో అనేక రంగాల్లో నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి అనుకునే వారికి మోహన్ బాబు జీవితం యూనివర్సిటీ లాంటిది అన్నారు. 25 శాతం మంది విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్స్ ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని మోహన్ బాబు గారు మొదటి నుంచి పెట్టుకుని ముందుకు తీసుకు పోవడం అభినందనీయం అన్నారు. సినీ, విద్యా రంగాల్లో ఆయన సామాజిక బాధ్యతను గొప్పగా నిర్వహిస్తున్నారని తెలిపారు. విలన్ గా, కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అన్ని విభాగాల్లో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత నటుడిగా అంత గొప్ప పేరు మోహన్ బాబు సాధించారని గుర్తు చేశారు. సినీ ఇండస్ట్రీలో బిజీగా ఉన్నప్పటికీ దానికి పూర్తిగా భిన్నమైన విద్యా వ్యవస్థను ఎంపిక చేసుకొని పాఠశాల నుంచి యూనివర్సిటీ వరకు అభివృద్ధి చేసి సాధించడం ద్వారా సినీ నటుడు మోహన్ బాబు మనందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పీఈటి గా జీవితాన్ని మొదలుపెట్టి మోహన్ బాబు గారు పద్మశ్రీ స్థాయికి ఎదగడం వెనుక గొప్ప కృషి దాగి ఉందని అన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు11,సత్తుపల్లి**
నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు వారి వారి గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు,ఎమ్మెల్యే పిలుపు మేరకు పుట్టినరోజు బహుమతుల రూపంలో పాఠ్య పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు,దుప్పట్లు, ప్లేట్స్ అందించిన నియోజకవర్గా కాంగ్రెస్ శ్రేణులు,కోలాహలంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి,ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, పెనుబల్లి, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్, వేంసూరు, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పట్టణ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం అనంతరం ఎన్ టి ఆర్ కాలనీలో గల ఎన్ సి సి రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు అలవాలా కరుణాకర్ గారి ఆధ్వర్యంలో చర్చ్ లో మహిళలకు చీరలు అందించారు అనంతరం ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు.

## వర్గీకరణ ద్వారానే అభివృద్ధి



**టీ మీడియా,ఆగస్టు 11,సత్తుపల్లి:**
మండలం విశ్వశాంతి స్కూల్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సత్తుపల్లి మండల ఇన్చార్జి గొల్లమందల ముత్తా రావు మాదిగ అధ్యక్షతన ఏపూరి పోలిక పోగు వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ వర్గీకరణ సాధించుకున్న తరుణంలో అంబేద్కర్ గారి స్ఫూర్తికి అనుకూలంగా అందరూ సహకరించగలరని అదేవిధంగా ఈనెల 13వ తారీకు జరుగు విజయ దండోరా సభను విజయవంతం చేయడానికి అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలి రాగలరని అదేవిధంగా లోగడ రద్దయిన కమిటీలకు బదులు నూతనతరాన్ని ఎమ్మార్పీఎస్ కు పరిచయం చేయాలని జరిగిన సభలో ఎస్సీ వర్గీకరణ గురించి మాట్లాడుతూ రాబోయే కాలంలో మనం సాధించుకున్న హక్కులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఒక నూతన తరాన్ని ఎమ్మార్పీఎస్ ద్వారా పరిచయం చేయాలని దానికి సంబంధించిన కార్యాచరణను ఈ నెల 25వ తారీకు ఎన్నుకోబోతున్నామని ప్రస్తుతానికి అదహాక్ కమిటీ ద్వారా ఎన్నుకోబడిన వారిని సత్తుపల్లి మండలానికి పరిచయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోళ్ళమూడి శ్రీనివాసరావు మాదిగ, పరిగడుపు లక్ష్మణ్ మాదిగ, గోళ్ళ మూడి. మారేజ్ మాదిగ, సాధు. జానకిరామ్ మాదిగ నూతనంగా ఎన్నుకోబడిన నాయకులు నల్లటి అశోక్ మాదిగ, తడికమళ్ళ ప్రసాద్ మాదిగ, కేశ భోగ విష్ణు మాదిగ, కుమారపు తుకారం మాదిగ, కువారపు సతీష్ మాదిగ, కొండా వినయ్ కుమార్ మాదిగ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**టీ మీడియా, ఆగస్టు 11, గోదావరిఖని ప్రతినిధి:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పరిధి లోని గంగానగర్ జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని షాపింగ్ మహల్ లో పనిచేసే ఇద్దరు ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన యువకులు వారి ద్విచక్ర వాహనంపై గోదావరిఖనికి వస్తుండడంతో వెనకగా వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలాన్ని స్థానిక వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి పరిశీలించి కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన సత్యేంద్ర నాయక్(19), దేవాదాత్ నాయక్ (28) గా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి కారణమైన వారిని గుర్తించడంలో వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తో కలిసి బ్లూకోట్, క్రైమ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సమీపంలోని బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద ఉన్న సిసి ఫుటేజ్ ఆధారంగా వరంగల్ రూట్లో ఆ లారీ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడి పోలీసులకు సమాచారం అందించి లారీని స్వాధీనం చేసుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలిరావాలి



**టీ మీడియా, ఆగస్టు 11,వైరా ప్రతినిధి:**
ఆగస్టు15న వైరలో జరిగే సీఎం రేవంత్ సభకు ప్రజలు తండోపతండాలుగా కదలి రావాలని వైరా ఎమ్మెల్యే. మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షత ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య దేశంలో రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. 2 లక్షల రుణమాఫీ విషయంలో ప్రతిపక్షాలు ఎన్నో విమర్శలు చేసిన రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు15 న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేస్తున్నరన్నారు. ఇప్పటికే లక్ష, లక్ష యాబై వేళా వరకు రుణ ఉన్న రైతులకు రుణమాఫీ అయ్యాయని తెలిపారు. నన్ను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన మీకు నా జీవితమంత రుణపడి ఉంటానన్నారు. 18 కిలోమీటర్ల రాజీవ్ కెనాల్ ద్వారా జూలూరుపాడు, ఏన్కూరు, మండల ద్వారా వైరా రిజర్వాయర్ కు తరలించి, అక్కడి నుండి కొనిజర్ల మండలానికి వ్యవసాయనికి నీళ్లు అందిస్తమన్నారు. రాబోయే రోజుల్లో మన జిల్లా మంత్రులు సహాయంతో కారేపల్లి మండలానికి వ్యవసాయనికి నీరు అందించే ప్రయత్నం చేస్తామన్నారు. నియోజకవర్గంలో 5వేల బోర్లను పోడు భూముల్లో వేయించడం జరిగిందన్నారు. పాత, కొత్త అందరూ సమన్వయంతో కలసి పని చేసి సభ విజయవంతం చేయాలన్నారు. మండలంలోని 41 గ్రామ పంచాయితీల నుండి ప్రజలు, రైతులు, కార్యకర్తలు భారీగా సీఎం సభను తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మహానందిలో రాహు కేతు పూజలు

**టీ మీడియా, ఆగస్టు 11, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం భాను సప్తమి రోజు కలిసి రావడంతో భక్తులు రాహు కేతు పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు రవిశంకర అవధాని మాట్లాడుతూ.. భాను సప్తమి రోజున పూజలు నిర్వహించడం ద్వారా, గృహ దోషాలు తొలగిపోతాయని పేర్కొన్నారు.

## అవయవ దానంతో ప్రాణదాత లవ్వుదాం



**టీ మీడియా, ఆగస్టు 11, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజీ లో అఖిల భారత శరీర అవయవదాతల సంఘం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ %ఽ%చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్%ఽ% అఖిలభారత శరీర అవయవ దాతల సంఘం, వ్యవస్థాపక అధ్యక్షురాలు: గూడూరు సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్ (కార్డియాలజిస్ట్) , శ్రీమతి కె శశి శ్రీ (జాయింట్ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్,) ఆర్గాన్ బాడీ డొనేషన్ ఆర్గనైజేషన్ తెలంగాణ. రాష్ట్ర అధ్యక్షురాలు: కాట్రగడ్డ భారతి, రాష్ట్ర సెక్రటరీ, గురు ప్రకాష్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ. పురుషోత్తం, ప్రజా కవి. జన జ్వాల, విజ్ఞాన దర్శిని రాష్ట్ర నాయకులు. బొల్లి ఆదామ్ రాజ్, అలాగే ప్రగతిశీల వాదులు, పాల్గొని అఖిలభారత శరీర అవయవదాతల సంఘం, తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని నియమించడం జరిగింది.ఆర్గాన్ బాడీ డొనేషన్ ఆర్గనైజేషన్. తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా, వనపర్తి జిల్లా కు చెందిన. బొల్లి ఆదామ్ రాజ్ ను, నియమించి ప్రమాణ పత్రం ఇవ్వడం జరిగింది. అఖిలభారత శరీర అవయవదాతల సంఘం. ఫౌండర్ అధ్యక్షురాలు, గూడూరు సీతామహాలక్ష్మి గారు, గత 45 ఏళ్ల సామాజిక జీవితంలో గడుపుతూ ఎన్నో ప్రజా ఉద్యమాల్లో అడుగులు వేస్తూ ప్రజల న్యాయ పక్షాన నిలిచిన మహనీయురాలు, తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను ఎంతోమందిని దత్తత తీసుకొని వారికి ఆమె ఇంటిలోని ఆశ్రయం కల్పించి వారిని చదివించడం నుంచి వారి పోషణ మొత్తం పూర్తి బాధ్యతలతో చూస్తూ తల్లిదండ్రులు లేని పిల్లలను పేదరికములో ఉన్న విద్యార్థి విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులతో పెద్ద చదువులు చదువుకోలేని విద్యార్థులకు ఆసరబాటగా నిలిచి సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ %ఽ% చారిటబుల్ ట్రస్టు ద్వారా లక్షల సహాయం చేస్తున్న మాతృమూర్తి,దేశములో ఎందరో శరీర అవయవ దానం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులు, ఈ ప్రకృతిని చూడలేక అంధకారంలో జీవనం సాగిస్తున్న అందులు. శరీర అవయవాలు పాడైపోయి చావుకు అంచుల్లో ఉన్న ఆశావాహులు, రండి వీళ్ళ కొరకు మానవత దృక్పథంతో సహాయం చేద్దాం,మరణించిన జీవించండి . రక్తదానంతో ప్రాణాలను కాపాడుదాం, బ్రెయిన్డెడ్ అయినప్పుడు అవయవ దానంతో అభాగ్యులను ఆదుకొందము, మరణించిన పిదప నేత్రదానంతో అందులకు చూపునిద్దాం, శరీర దానంతో వైద్య విద్యార్థులకు పాఠాలు నేర్పిద్దాం, అవయవ దాన ప్రాధాన్యత తెలుసుకోండి జీవిత దీపాల్ని మరికొన్ని వెలిగించండి, ఇలలో అద్భుతమైన దానం కొన్ని జీవితాలను పండించే అవయవ దానం అవయవ దానంతో ధన్యులవుదాం, ఉప్పెనలా వచ్చే కన్నీటిని ఆపుదాం. ఊరేటి కన్నీటి జలపాతాన్ని ఆపుదాం, అవయవ దానంతో ప్రాణదాత లవ్వుదాం, ఎన్ని దానాలు చేసినా మనము అవయవ దానంతోనే అవనిలో నిలుద్దాం, అవయవ దాతలుగా ఆదర్శంగా నిలుచుదాం, అంధకారాన్ని ఛేదించడం అవయవ దానంతో వెలుగులు పంచుదాం. దుఃఖాన్ని దూరం చేద్దాం అవయవ దానంతో ప్రాణదానం చేద్దాం,
ప్రతి మనిషికి ప్రాణం ఉన్నంతవరకు ఈ దేహం మీద ఎంత మోహమో ఎంత మమకారమో
అలాంటి నీ దేహాన్ని ప్రాణం పోయినా తరువాత ఆ దేహాన్ని మట్టిలో కలుపుదామా? అగ్నికి ఆహుతి చేద్దామా? లేక ఇద్దరి అందులకు అందులకు నేత్రదానంతో చూపును ఇద్దామా లేక దేహ దానంతో వైద్య విద్యార్థులకు ఒక విజ్ఞాన గ్రంథముల భావితరాలకు ఓ మందుల మార్చుదామా రండి ముందుకు కదలండి, మనసుపెట్టి ఆలోచించండి, నేత్రదానంతో అవయవ దానంతో దేహదానంతో మేము సైతం అంటూ కదలండి, కదిలించండి, మన జన్మను సార్థకం చేసుకుందాం.


## నూతన వధూవరులకు హెల్మెట్ల ప్రధానం



**టీ మీడియా, ఆగస్టు 11, వనపర్తి బ్యూరో :**
కొత్తకోట మండలం మీరాశి పల్లి గ్రామంలో ఆదివారం జరిగిన అశోక్ కుమార్ శ్రీనిధి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి హెల్మెట్లను ప్రధానం చేశారు. టైలర్ నానమోని మన్నెం. ద్విచక్ర వాహనలపై వెళ్లేటప్పుడు రోడ్డు ప్రమాదాలలో చాలావరకు తలకు హెల్మెట్ ధరించకపోవడం వల్లే తలలకు తీవ్ర గాయాలు మృత్యువాత పడుతునడం నిత్యం ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. వనపర్తి పట్టణ కేంద్రానికి చెందిన టైలర్ నానమోని మన్నెం గత కొంతకాలంగా సమాజ సేవలో తన వంతుగా ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై వెళ్తున్నప్పుడు తలలకు హెల్మెట్లు ధరించి సురక్షితంగా ఇంటికి చేరాలని అవగాహన కల్పిస్తున్నారు.
పిలుపు అందిన ప్రతి శుభకార్యాలకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి హెల్మెట్లను ప్రధానం చేస్తూ సమాజ సేవకుడిగా జనం గుండెల్లో నిలిచిపోతున్నారు. అలాగే ప్లాస్టిక్ నివారణలో భాగంగా నిత్యవసరాల సరుకులు తెచ్చేందుకు వెళ్లే మహిళలకు ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని తన సొంత డబ్బులతో కాటన్ బ్యాగులను తయారు చేయించి జిల్లాస్థాయి అధికారులు రాజకీయ నాయకులచే పంపిణీ చేయిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ శుభకార్యంలో టైలర్ జగదీష్ ఏసుప్రభు అబ్దుల్లా జి.ఎల్ మన్నెం తదితరులు ఉన్నారు.


## వేడెక్కుతున్న విశాఖ రాజకీయం

- ఎమ్మెల్సీ ఎన్నిక కోసం పాలకప్రతిపక్షాల ఎత్తుగడలు




**టీ మీడియా, ఆగస్టు 11విశాఖ :**
స్థానిక సంస్థల కోటలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సమయం దగ్గర పడేకొద్దీ.. అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలకు పదునుపెడుతుండటంతో%ఞా% పొలిటికల్ అట్మాస్పియర్ రోజుకోవిధంగా మారుతోంది. ఎవరి వ్యూహం వారిదే.. ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా ఉంది వ్యవహారం. ఇప్పటికే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను అభ్యర్థిగా ప్రకటించిన వైసీపీ%ఞా% గెలుపు వ్యూహాలు రచించడంలో బిజీగా ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ సిట్టింగ్ సీటు చేజారనివ్వొద్దని భావిస్తున్నారు జగన్. అందుకే, విశాఖ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో.. వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ప్రలోభాలకు లొంగొద్దనీ.. బెదిరింపులకు భయపడొద్దనీ%ఞా% నేతలకు ధైర్యం చెప్పారు. వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ సైతం.. ప్రచారంలో బిజీగా గడుపుతున్నారు. అనకాపల్లి, నర్సీపట్నం , పాయకరావుపేట ప్రాంతాల్లో పర్యటించి%ఞా% పార్టీ కేడర్‌తో వరుస సమావేశాలు, సమీక్షలు నిర్వహించారు. ఆత్మీయసమ్మేళనాలు ఏర్పాటు చేసి.. కేడర్ నుంచి ఓట్లను అభ్యర్థించారు.స్థానిక సంస్థల కోటలో ఈ ఎన్నిక జరుగుతుంది. %+ఎవీజ%, మున్సిపాలిటీల్లో ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉండే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు అధికారులు. వైసీపీ రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు, ఎమ్మెల్సీలు రవి బాబు, వరుదు కళ్యాణి ఓటర్లుగా దరఖాస్తు చేసుకున్నారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు చెప్పేందుకు గడువు ముగిసింది. ఎల్లుండి ఓటర్ల తుది జాబితా ప్రకటించనున్నారు అధికారులు.కాగా.. రేపు వైసీపీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ నామినేషన్ వేయనున్నారు. అయితే ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. త్వరలోనే కూటమి అభ్యర్థిని వెల్లడించనున్నట్లు తెలుస్తోంది.. అయితే, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల మాదిరిగానే%ఞా% ఎమ్మెల్సీ పదవిని కూడా గెలుచుకుంటామని పలువురు కూటమి నేతలు చెబుతుండటం విశేషం.సోమవారం నామినేషన్ వేస్తానని వైసీపీ అభ్యర్థి బొత్స ప్రకటించగా.. కూటమి తరపున బరిలో నిలిచే అభ్యర్థి ఎవరు? అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. బలం లేనిచోట పోటీకి దూరంగా ఉండే అంశాన్ని కూడా కూటమి పరిశీలిస్తోందన్న ముచ్చటా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరి, కూటమి ఏ వ్యూహంతో ముందుకొస్తుందో చూడాలి.

## పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లెల




**టీ మీడియా, ఆగస్టు 11, వనపర్తి బ్యూరో :**
దేవరకద్ర నియోజకవర్గం చౌదర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం రెడ్డికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటదని హామీ ఇవ్వడం జరిగింది.

## ఆర్థిక సహాయం అందజేసిన చిన్నారెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 11, వనపర్తి బ్యూరో :**
రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, గోపాల్పేట మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్, తాడిపత్రి గ్రామంలో కుక్కల దాడిలో మరణించిన గొర్రెలు, గొర్రెల కాపరి నక్కరాములు యాదవ్ ను పరామర్శించడం జరిగింది. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన నక్క రాముల యాదవ్, బుచ్చయ్య కు చెందిన దొడ్డిలో ఉంచిన గొర్రె పిల్లలను శనివారం అర్ధరాత్రి జాలీలోకి ప్రవేశించి 10 గొర్రె పిల్లలను కొరికి చంపేశాయి. 2 లక్ష రూపాయల నష్టం కలిగించినట్లు బాధితులు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంతో మాట్లాడి జరిగిన నష్ట పరిహారం వచ్చేటట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.
చిన్నారెడ్డి కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధితుడికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతల చెన్నయ్య, నక్క తిరుపతి, దివాకర్ యాదవ్, కౌన్సిలర్ పద్మ పరశురామ్, చిన్నమొగులయ, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్ష బరిలో దివాకర్ యాదవ్



**టీ మీడియా, ఆగస్టు 11, వనపర్తి బ్యూరో :**
గత మూడెల్లుగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎనలేని సేవలందించి వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి క్రియాశీలకంగా వ్యవహరించి, ఎన్నో మార్లు లాఠీ దెబ్బలు తిన్ని. అరెస్ట్ అయ్యి అక్రమ కేసులకు గురై జైలు జీవితాన్ని గడిపినా, అదరలేదు, బెదరలేదు. విద్యార్థి, నిరుద్యోగ యువకుల పక్షాన నా పోరాటాన్ని ఆపాను. వనపర్తిలో డ్రగ్స్ నియంత్రనకై యువతలో అవగాహన కల్పించెందుకు యెన్నో కార్యక్రమాలు నిర్వహించాను. అలాంటి పోరాట పటిమ ఉన్న గల నాయకుడిని మరోసారి యువజన కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా గెలిపించుకొని యువత సమస్యలకు, నిరుద్యోగులకు ప్రభుత్వానికి బలమైన వారధిని నిర్మించుకుందాం అని దివాకర్ యాదవ్ అన్నారు.

## కాలుష్యం నుండి కాపాడటానికి గ్రీన్ టీం ప్రత్యేక చర్యలు

- అభినందించిన చిన్నారెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 11, వనపర్తి బ్యూరో:**
తిరుమలయ్య గుట్టను కాలుష్యం నుండి కాపాడటానికి గ్రీన్ టీం ప్రత్యేక చర్యలు ఈ సందర్భంగా, గ్రీన్ టీం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నా రెడ్డి ని కలసి మద్దతు పొందింది. చిన్నారెడ్డి గ్రీన్ టీం కృషిని అభినందించి, పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రీన్ టీం విజ్ఞప్తి తిరుమలయ్య గుట్టకు వచ్చే సమయంలో ప్లాస్టిక్ తీసుకురావద్దు, పునరావృతమయ్యే బ్యాగ్‌లు ఉపయోగించండి, అడవిలో చెత్త వేయవద్దు.ఈ కార్యక్రమంలో గ్రీన్ టీమ్ సభ్యులు క్యాసాని కృష్ణ,దివాకర్, రోహిత్ నందిమల్ల కిరణ్, అనిల్,మణిరత్నం,మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కార్మికుని యొక్క హక్కు ఉచితం కాదు

- తెలంగాణ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్




**టీ మీడియా, ఆగస్టు 11,ఖమ్మం సిటీ బ్యూరో :**
స్థానిక సిఐటియు ఖమ్మం కమ్యూనిటీ హాలు నందు సుప్రీంకోర్టు తీర్పు హయ్యర్ పెన్షన్ సమస్యలు అనే అంశంపై తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించినారు. బాణాల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రధాన వక్తగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కామ్రేడ్ వీరాంజనేయులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు- హయ్యర్ పెన్షన్ గురించి వివరిస్తూ హయ్యర్ పెన్షన్ లెక్కింపు విధానములో మార్పు తీసుకురావాలని పెన్షన్ తగ్గించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని వివిధ రకాల లెక్కింపు విధానాలను తెలియజేశారు. పెన్షనర్లకు అత్యధిక పెన్షన్ పొందే విధంగా పెన్షన్ లెక్కింపు విధానాన్ని మార్చాలని సిఐటియు కేంద్ర కమిటీలు ఎన్నోసార్లు కేంద్రప్రభుత్వానికి విన్నవించుకున్నాయని తెలిపారు. ప్రావిడెంట్ ఫండ్ యాజమాన్య కోట అనేది కార్మికుల కష్టానికి అదనపు ప్రతిఫలం అని తెలియజేశారు. ఆర్టీసీలో గతంలో హయ్యర్ పెన్షన్ కు దరఖాస్తు చేసుకుని కొన్ని నెలల వరకు హైయర్ వేజెస్ పై ప్రావిడెంట్ ఫండ్ కాంట్రిబ్యూషన్ చెల్లింపు జరిగింది. కొన్ని సంవత్సరాల తర్వాత ఆర్టీసీలో సుమారు 7373 హయ్యర్ పెన్షన్ దరఖాస్తులు తిరస్కరించబడినవి. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత మరలా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఈపీఎఫ్ఓ కల్పించింది. కానీ గతంలో తిరస్కరించబడిన వారు మరల అప్లై చేసి ఉన్నారు వారికి డిమాండ్ నోటీసులలో గతంలో చేరిన కాంట్రిబ్యూషన్ ని తీసివేసి డిమాండ్ నోటీసులు ఇవ్వాలి లేదా అట్టి కాంట్రిబ్యూషన్ డబ్బులను వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పలుమార్లు సూచించిందని తెలియజేశారు. గ్రాడ్యుటి, పెన్షన్ మరియు పలు విషయాలపై అందరికీ అవగాహన కల్పించారు. కేరళ రాష్ట్రంలో వయనాడు వరద బాధితులకు సహాయనిధి వసూలు చేసి పంపించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్, ప్రచార కార్యదర్శి తోకల బాబు, రవి ,కృష్ణారెడ్డి ప్రభాకర్, గుగ్గిళ్ళ రోశయ్య, పగిళ్లపల్లి నరసింహారావు, సరిత సునీత, ఉపేంద్రా చారి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్వెల మాధురి ఆత్మహత్యాయత్నం



**టీ మీడియా, ఆగస్టు 11 ,శ్రీకాకుళం:**
ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న దివ్వెల మాధురి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుండి పలాస వెళ్తూ లక్ష్మీపురం టోల్ గెట్ వద్ద ఆగి ఉన్న కారును మాధురి కారు వెనుక నుండి ఢీకొట్టి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆమె మీడియాతో పేర్కొన్నారు. తనపై ఆరోపణలు తీసుకోగలను కానీ తన బిడ్డలపై ఆరోపణలు చేస్తుంటే తట్టుకోలేకపోయానని తెలిపారు. తనను విపరీతంగా ట్రోల్ చేస్తున్నారని, దీంతో మస్తాపానికి గురై చనిపోవాలని అనుకున్నానని తెలిపారు. ఈ ప్రమాదంలో ఆమెకు గాయాలు అయ్యాయి. దీంతో ఆమెను పలాస ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె చికిత్స చేసుకోవడానికి నిరాకరించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యుత్ సంస్థల్లో ఇంజినీర్ల కొరత

- ఐదేళ్ల నుంచి లేని నియామకాలు
- ఉన్న వారిపైనే పనిభారం



**టీ మీడియా, ఆగస్టు 11, అమరావతి బ్యూరో :**
విద్యుత్ సంస్థల్లో ఇంజినీర్ల కొరత వేధిస్తోంది. ఏటా ఉద్యోగ విరమణ చేస్తున్న పోస్టుల్లో కొత్త నియామకాలు చేసేందుకు ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు ముందుకు రావడం లేదు. దీంతో ఉన్న ఇంజినీర్లపైనే పనిభారం పడుతోంది. ఆరేళ్లుగా ఒక్క ఇంజినీరింగ్ పోస్టుకు కూడా నోటిఫికేషన్ విడుదల కాలేదు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీర్ల నియామకం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎఇఇ) స్థాయి నుంచి ఉంటుంది. ఇక్కడ నుంచి ఉద్యోగోన్నతులు పొందుతారు. మొత్తం మూడు విద్యుత్ సంస్థల్లో మంజూరు పోస్టులు సుమారు 7,500 ఉంటే 5 వేలలోపు మాత్రమే సిబ్బంది పనిచేస్తున్నారు. 2,500 పోస్టుల వరకు ఖాళీలు ఉన్నాయి. జెన్‌కోలో 80 పోస్టులతో 2017లో చివరిసారి నియామకాలు జరిగాయి. ట్రాన్స్‌కోలో 170 పోస్టులకు, డిస్కంలలో 20 పోస్టులకు 2019లో చివరి నియామకాలు జరిగాయి. ఆ తరువాత ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ప్రభుత్వం విడుదల చేయలేదు. నెల్లూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్‌డిఎస్‌టిపిపి) మూడో యూనిట్‌కు, కడపలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్లాంట్ (ఆర్‌టిపిపి)లోని 600 మెగావాట్ల యూనిట్‌కు ఇప్పటి వరకు సిబ్బందిని మంజూరు చేయలేదు. ఇతర యూనిట్లలో ఉన్న సిబ్బందినే జెన్‌కో ఉపయోగిస్తోంది. అదే విధంగా విజయవాడలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ ప్లాంట్(ఎన్‌టిపిపి)లో 800 మెగావాట్ల యూనిట్ ఇటీవల ప్రారంభమైంది. దీనికి కూడా సిబ్బందిని మంజూరు చేయలేదు. నియామకం లేకపోవడంతో ఉన్నవారికే ఇన్‌ఛార్జులుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు. డిస్కంలలో ఒక్క సర్కిల్ చూడాల్సిన ఎఇ అదనంగా రెండు సర్కిళ్లను చూస్తున్న పరిస్థితి నెలకొంది. జెన్‌కో, ట్రాన్స్‌కోలో కూడా ఒక విభాగం చూడాల్సిన ఉద్యోగి అదనంగా మరో విభాగం చూడాల్సి వస్తోంది. పోస్టుల భర్తీ కోసం విద్యుత్ సంస్థలు ఆయా బోర్డు సమావేశాల్లో తీర్మానం చేసుకుని ప్రభుత్వానికి పంపాలి. అయితే ఇప్పటి వరకు జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కం యాజమాన్యాలు ఇలాంటి ప్రతిపాదనలు పంపలేదు. పై స్థాయిలో ఉద్యోగ విరమణ చేయడంతో ఎఇఇ కేడర్ ఉద్యోగి ఉద్యోగోన్నతి పొందుతున్నారు. ఉద్యోగోన్నతి ద్వారా ఖాళీ అయిన పోస్టులను యాజమాన్యాలు అలానే వదిలేస్తున్నాయి. ఇటీవల విద్యుత్ సంస్థల్లో సుమారు 500 మంది ఉద్యోగులు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. తమపై పని ఒత్తిడి తీవ్రంగా ఉందని, పోస్టులు భర్తీ చేయాలని ఉద్యోగులు ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థల యాజమాన్యాలకు పలుసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. టిడిపి కూటమి ప్రభుత్వంలోనైనా పోస్టుల భర్తీ చేయాలని ఇంజినీర్లు కోరుతున్నారు. ఈ అంశంపై విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఎపిఎస్‌ఇబి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఇటీవల వినతిపత్రం అందజేసింది. సరిపడా సిబ్బంది లేకపోవడంతో తమపై తీవ్రమైన పని భారం పడుతుందని తెలిపారు. ఇది విద్యుత్ సంస్థలతోపాటు వినియోగదారులపైనా ప్రభావం చూపుతుందని వివరించారు.

**లక్షల్లో ఇంజినీరింగ్ నిరుద్యోగులు**

ఇంజినీరింగ్‌లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు విద్యుత్ సంస్థల్లో పనిచేసేందుకు అర్హులు. ఈ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు ఉద్యోగాలు లేక లక్షల మంది ఖాళీగా ఉన్నారు. విద్యుత్ సంస్థల్లో పోస్టుల భర్తీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.

## సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కీ నెలసరి జీతాన్ని అందించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఆగస్టు11,సత్తుపల్లి:**
నియోజకవర్గం శాసన మండలి సభ్యురాలుగా తన నెలవారీ జీతం నుండి సత్తుపల్లి ప్రెస్ క్లబ్ వారికీ 5 లక్షలు రూపాయలు చెక్కు సహాయ నిధి మరియు సత్తుపల్లి డాన్సర్స్ అసోసియేషన్ వారికీ 2 లక్షలు రూపాయలు సహాయ నిధిని వారి కమిటీ సభ్యులకు అందించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ లో మరియు సత్తుపల్లి కళాకారుల్లో ఎంతో మంది పేద కుటుంబాలు వాళ్ళు ఉన్నారని వారి కుటుంబ సంక్షేమం కోసం తన నెలవారీ జీతం నుండి అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ మిత్రులు,డాన్సర్స్ అసోసియేషన్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎయిర్ పోర్టులో భారీగా బంగారం పట్టివేత




**టీ మీడియా, ఆగస్టు 11,హైదరాబాద్ :**
దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తున్న ఓ ప్రయాణికుడిని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ఆదివారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టులో ప్రయాణికులను తనిఖీ చేస్తుండగా ఈ స్మగ్లింగ్ బయటపడింది. రూ.కోటి విలువైన 1,390 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుని అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో ల్యాండయిన ఎమిరేట్స్ విమానంలో ఓ ప్రయాణికుడు బంగారం అక్రమంగా తీసుకొచ్చాడు. బూట్ల కింద, బ్యాక్ ప్యాక్ వెనుక బంగారం దాచినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు.

## అన్ని దానాలలో కెల్ల విద్యాదానం గొప్పది

- మంత్రి దామోదర్ రాజనర్సింహ





**టీ మీడియా, ఆగస్టు 11, వనపర్తి బ్యూరో :**
సామాజిక స్పృహతో విరాళం ఇచ్చి అన్ని సౌకర్యాలతో కోన్నూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. వనపర్తి జిల్లా దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంలోని మదనపూర్ మార్కెట్ యార్డ్ నూతన పాలక వర్గానికి ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ గా పల్లె పోగు ప్రశాంత్ రెడ్డి నియమితులయ్యారు. వైస్ చైర్మన్ గా కే తిరుపతిరెడ్డి తోపాటు కమిటీ సభ్యుల చేతుల మీదుగా మార్కెట్ శాఖ అధికారి స్వరన్ సింగ్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం రూ.2.18 కోట్ల వ్యయంతో నిర్మించిన కోన్నూరు33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభోత్సవం చేశారు. అదే గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఆరోగ్య సబ్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేశారు. రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనంతో పాటు కార్పొరేట్ స్థాయిలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు.కోన్నూరు ఉన్నంత ప్రాథమిక పాఠశాలను దాదాపు రూ.1.5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో కార్పొరేట్ స్థాయిలో ఆధునికంగా నిర్మించగా మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఉన్నంత పాఠశాలలకు రూ.54.34 లక్షలు ప్రాథమిక పాఠశాలకు రూ.8.77 లక్షలు మంజూరు చేయగా మిగిలిన మొత్తం స్థానిక ఎంపీటీసీ శరత్ రెడ్డి విరాళంగా ఇచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రసంగిస్తూ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నంత పాఠశాల తో పాటు ప్రాథమిక పాఠశాల. రెండు అంగన్వాడి కేంద్రాలు ఒకే చోట నిర్వహించే విధంగా నిర్మాణం చేశారు. కోన్నూరు గ్రామాలలో సకల సౌలతు లతోపాటు కూడిన సర్వస్వతి ఆలయం ఏర్పడిందని పాఠశాలను అభివర్ణించారు. విద్యార్థుల తో ముచ్చటించారు. బన్నీ అనే విద్యార్థిని ను పెద్ద అయ్యాక ఏం చేయాలనుకున్నావు అని ప్రశ్నించారు. నేను ఎమ్మెల్యే అవ్వాలని ఉంది అని అనటంతో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంసించారు. ఇంకో అమ్మాయి కలెక్టర్ కావాలని ఉందని ఇంకొకరు ఎస్పి కావాలని ఉందని సమాధానం చెప్పడంతో కోన్నూరు గ్రామ ప్రజలు ప్రజాసేవ తో కుదురుకున్న వారని ప్రశంసించారు. దేవరకద్ర స్థానిక శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ప్రసంగిస్తూ పాఠశాల నిర్మాణానికి పెద్ద మనసుతో విధులు విరాళం చేసిన ఏం మదనపూర్ ఎంపీ టి సి శరత్ రెడ్డి. కొండారెడ్డి. లను అభినందించారు. రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కింద నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతుల తో పాటు బదిలీలు పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. చిత్రంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, దేవరకద్ర స్థానిక శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, వనపర్తి స్థానిక శాసనసభ్యులుతూ డిమేఘారెడ్డి, సి డబ్ల్యూ సి మెంబర్ వంశీచందర్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, వనపర్తి జిల్లా డిఈ.ఓ గోవిందు రాజులు, వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి, వనపర్తి జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహణ ఇంజనీర్ మల్లయ్య, మదనపూర్ ఎంపీటీసీ ప్రధాన ఉపాధ్యాయులు, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పలువురికి 'నల్ల వజ్రం' పురస్కారాలు




**టీ మీడియా, ఆగస్టు 11, గోదావరిఖని ప్రతినిధి:**
అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన తారా ఆర్ట్స్ అకాడమీ ఎన్టిపిసిలో జాతీయస్థాయి కళోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు అతిథులు ప్రశంసించారు. స్థానిక ఎన్టిపిసిలోని ఈడీసీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కళోత్సవాలు, 'నల్లవజ్రం' పురస్కారాల రెండవ రోజు కార్యక్రమాలకు హాజరైన అతిథులు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ప్రతిభ కలిగిన కళాకారులు, క్రీడాకారులు వివిధ రంగాల వారిని గుర్తించి, 'నల్లవజ్రం' పురస్కారాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ పురస్కారాలు వారికి మరింత ప్రోత్సాహం ఇస్తాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎసిపి ప్రతాప్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్, మేకల శ్రీధర్ యాదవ్, టీవీ నటీ, నటులు గోపాల స్వామి, ప్రణయ్ కుమార్, లోహిత్ కుమార్, లిరీష, చరిష్మా, సోహెల్, నిర్వహణ కమిటీ సభ్యులు కే.స్వామి, మేజిక్ రాజా, దయా నర్సింగ్, దామెర శంకర్, చల్లా ప్రవీణ్, నర్సయ్య, తిరుమల్, చీకటి అంజయ్య, సుంకె రాజు, డాక్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజమండ్రి, హైదరాబాద్, కరీంనగర్, స్థానిక కళాకారులు ప్రదర్శించిన పేరిణి, కూచిపూడి నృత్యాలు, గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## గ్రామస్తులకు వాటర్ క్యాన్లు పంపిణి



**టీ మీడియా,ఆగస్టు11,కారేపల్లి :**
కారేపల్లి మండలం మేకలతండాలో తోటకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య ఆదివారం ప్రారంభించారు. గ్రామస్తులకు ఉచితంగా వాటర్ క్యాన్లను అందేశారు. ఈసందర్భంగా తోటకూరి ఫౌండేషన్ ఫౌండర్ తోటకూరి పిచ్చయ్య మాట్లాడుతూ గేటుకారేపల్లి, కారేపల్లి, రేగులగూడెం, మేకలతండా గ్రామాలలో సుమారు రూ.22 లక్షల వ్యయంతో ప్రత్యేకంగా రేకుల షెడ్లను నిర్మించి శుద్ధి చేయబడిన తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గ్రామస్తులకు ఉచితంగా క్యాన్లు కూడా పంపిణీ చేశామన్నారు. తోటకూరి ఫౌండేషన్ ద్వారా రాబోవు రోజులలో మరిన్ని సేవలను గ్రామాలలో విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు ఆంగోత్ మత్రు, గుగులోత్ బాలాజీ, ఆంగోత్ నరేష్, శ్రీరామ్, శంకర్, లచ్చిరాం, సామేలు, కోటి , సక్రాం, బావుసింగ్, సాములు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల రద్దీతో కళకళలాడిన మహానంది క్షేత్రం



**టీ మీడియా, ఆగస్టు 11, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీతో కళ కళలాడింది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక, కర్ణాటక , మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు మహానందికి తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు.స్వామి అమ్మవార్ల ఉచితదర్శనం, ప్రత్యేక దర్శనాల కొరకు భక్తులు బారులు తీరారు.ఆలయ పరిసరాలు భక్తుల రద్దీతో సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం, నిర్విరామంగా కొనసాగింది.

## కల్ బాడీ ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి



**టీ మీడియా, ఆగస్టు 11, వనపర్తి బ్యూరో :**
సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి సాగునీటికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తా. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలుప్రతి మండల కేంద్రానికి ఒక ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు.లోకల్ బాడీ ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి. సిఎంఆర్ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు.ఇంకో నాలుగు ఐదు రోజులలో సాగునీటి సమస్యలను పరిష్కారం అవుతాయని సాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరిస్తున్నామని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగానే పనిచేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందించారు.మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 76 మంది లబ్ధిదారులకురూ.14,10000 విలువగలచెక్కులను ఎంఎల్ఏలబ్ధిదారులక అందజేశారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ఆర్టీసీ బస్సుల విషయమై రవాణా శాఖ మంత్రి కి నివేదికలు పంపించి ఉన్నామని మరో 15 రోజుల్లో ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు ని ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి మండలానికి ఒక ఎడ్యుకేషనల్ హబ్బును ఏర్పాటుచేసి నర్సరీ నుంచి డిగ్రీ వరకు నాణ్యవంతమైన ఉచిత విద్య ను అందజేసేందుకు ప్రభుత్వం పనులు ప్రారంభించడానికి త్వరలోనే ప్రతి మండలానికి ఒక ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు జరగబోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ సంబంధించి త్వరలోనే కార్యచరణ ప్రారంభమవుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అందేలా నాయకులు కార్యకర్తలు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు.రైతు రుణమాఫీకి సంబంధించి అన్నదాతలు ఎలాంటి అధైర్యానికి లోను కాకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందుతుందని రుణమాఫీ కానీ లబ్ధిదారుల జాబితాను అధికారులకు అందజేయాలని లేదంటే తనకు ఇచ్చిన నేను ప్రత్యేక శ్రద్ధ వహించి రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నదాతలకు భరోసా కల్పించారు.రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మనవారే ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యేల రేపటి నుంచే కార్యకర్తలు గ్రామాలలో ఎన్నికల కార్యచరణ ప్రారంభించాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త తుడి శ్రీనివాసరెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు, రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ బోనాలు సందడి

- ఐక్యతకు చిహ్నంగా బోనాలు




**టీ మీడియా,ఆగస్టు11,కారేపల్లి :**
గ్రామాల్లో శ్రావణ మాసం బోనాల సందడి ప్రారంభమైంది. కారేపల్లి మండలంలోని ఎర్రబోడు, విశ్వనాథపల్లి గ్రామాల్లో ఆదివారం గ్రామదేవతలకు బోనాల సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటి నుండి మహిళలు బోనాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బోద్రాయి. ముత్యలమ్మ తల్లి ఆలయాలకు చేరుకోని అభిషేకాలు నిర్వహించి, పిండివంటలతో కూడిన బోనాలను దేవతలకు సమర్పించారు.

**ఐక్యతకు చిహ్నంగా**

గ్రామాల్లో బోనాల పండుగ ఐక్యతకు చిహ్నంగా నిలుస్తున్నాయి. పంటలను చీడ పీడల నుండి కాపాడాలని, పంటలు సంవృద్ధిగా పండాలని గ్రామ దేవతలను కొలుస్తూ వారికి బోనాలను సమర్పించే ఆచారం అనాధిగా వస్తుంది. గ్రామాల్లో బోనాల పండుగకు పంపిడి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పంపిడి అంటే బోనాల పండుగలో గ్రామదేవతల్కైన బద్రాయి(నాభిశీల), ముత్యాలమ్మతల్లి దేవతలకు బలహార్పణం చేయటానికి కావల్సిన మేకలు, కోళ్ల కోసం పైకంను కులాలకు అతీతంగా ఇంటింటి నుండి వసూళు చేస్తారు. గ్రామపెద్దలు ఆ పైకంతో బోనాలకు అయ్యే ఖర్చుభరిస్తారు. గ్రామదేవతలకు బలిచ్చిన వాటి మాంసాన్ని ఇంటికి పంపిణి చేస్తారు. గ్రామాల్లో ఆది, బుధ, గురువారాల్లో బోనాలను సమర్పించే అనాయితీ ఉంది. ఈ అనవాయితీ ఇప్పటికి గ్రామాల్లో కోనసాగిస్తూ ఐక్యతను చాటుతున్నారు.

## అభివృద్ధి పనులు చేపట్టాలి


- ఐక్య స్వచ్ఛంద సంఘాలు



**టీ మీడియా, ఆగస్టు 11, గోదావరిఖని ప్రతినిధి:**
పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం ఐక్య స్వచ్ఛంద సంస్థల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం మార్కండేయ కాలనీలోని పల్లెర్ల రమేష్ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఐక్య స్వచ్ఛంద సంస్థల వేదిక అధ్యక్షులు మంచి కట్ల దయాకర్ హాజరై మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. కార్పొరేషన్ పరిధిలో పరిధిలో విద్యార్థుల కోసం సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నారు. 50 డివిజన్లో ప్రజలు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సక్రమంగా చెత్త తీసివేయించాలని రోడ్లమీద గల్లీలో పిల్లలు, మహిళలు, ఉద్యోగులు వెళ్తున్న బయటికి వెళ్తే కుక్కల బెడద ఉన్నాయని వెంటనే కార్పొరేషన్ వారు స్పందించి కుక్కలను నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. చెడిపోయిన రోడ్లు నూతనంగా రోడ్లు వేయించాలని, చెత్తాచెదారం తీయించాలని పందుల స్వైర విహారం చేస్తున్న నగరపాలక సంస్థ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను వాటిని సందర్శించి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల దినేష్, గోలివాడ చంద్రకళ, అనురాజ్, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు నసీమా, శ్రీదేవి, శిరీష, సుజాత, సరిత, రమాదేవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో 16వ తేదీన వరలక్ష్మి వ్రతం

**ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి..**



**టీ మీడియా, ఆగస్టు 11, మహానంది:**
మహానంది క్షేత్రంలో ఈనెల 16వ తేదీన రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ... నంద్యాలకు చెందిన అవ్వారు గౌరీనాథ్,సరస్వతి దంపతుల సహకారంతో వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వ్రతంలో పాల్గొనే భక్తులకు పూజాద్రవ్యాలు, ప్రసాదాలు అన్ని దేవస్థానం తరపున ఇస్తున్నట్లు, వ్రతం పూర్తయిన తరువాత పాల్గొన్న ప్రతి మహిళకు సౌభాగ్య తాంబూలాలు, వాయనాలు ఇచ్చి వేద ఆశీర్వచనాలుచేయబడుతుందన్నారు. ఈ పుణ్యమైన వరలక్ష్మి వ్రతం చేసుకునే ఈ సదవాకాశాన్ని, ప్రతి ఒక్కరు వినియోగించుకుని, సకల సౌఖ్యాలు,సిరిసంపదలు పొంది వరలక్ష్మి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## కారేపల్లిలో ఎమ్మార్పీఎస్ వర్గీకరణ విజయోత్సవ వేడుక



**టీ మీడియా,ఆగస్టు11,కారేపల్లి :**
ఎస్సీ వర్గీకరణ పై సుప్రింకోర్టు ఆదేశాలు జారీ చేయటంపై హర్షిస్తూ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లిలో విజయోత్సవ సంబురాలు జరిపారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. బాణాసంచా కాలుస్తూ ర్యాలీగా బస్టాండ్ సెంటర్ మీదిగా సినిమా హాల్ సెంటర్‌లోని ఎంఆర్పీఎస్ గద్దెవద్దకు చేరుకోని పతాకాన్ని ఆదెర్ల అంజయ్య అవిష్కరించారు. ఈసందర్భంగా కేశగాని బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎస్పీ జిల్లా నాయకులు తురుగంటి అంజయ్య, వైరా నియోజకవర్గ ఇంచార్జీ బచ్చలకూర వెంకటేశ్వర్లు సింగరేణి మాజీ సర్పంచ్ స్రవంతి లు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సారధ్యంలో 30 ఏండ్ల సుదీర్ఘ పోరాట కల నెరవేరబోతుందన్నారు. ఎంఆర్పీఎస్ ఉద్యమ ఫలితమే ఏబిసిడిల వర్గీకరణ అని వారు అన్నారు. ఏ,బీ,సీ,డీ ల వర్గీకరణ కోసం అహర్నిశలు పోరాడి సుప్రీంకోర్టు తీర్పు అనంతరం డిల్లీ నుంచి హైదరాబాద్ కు మందకృష్ణ మాదిగ చేరుకుంటున్న సందర్భంగా ఈనెల 13న స్వాగత సభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వీరస్వామి, ఆదేర్ల రాములు, గజ్జల శ్రీనివాస్, చిగుర్తి రవీందర్, ఆదేర్ల ఉపేందర్ ,ఆదేర్ల విజయ్, ఆదేర్ల నాగరాజు, దామెర్ల నాగరాజు, హరీష్, కంపాటి రవి, సమ్మయ్య, చింతల శ్రీను, ప్రేమ్ కుమార్, చిగుర్తి అంజయ్య, గజ్జల పద్మ, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించిన జీఎం



**టీ మీడియా,ఆగస్టు11,కారేపల్లి :**
నూతనంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కారేపల్లి గంగమ్మతల్లి ఆలయం వద్ద నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను సింగరేణి సంస్థ జీఎం ఆదివారం పరిశీలించారు. సింగరేణి గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగంగా పంక్షన్ హాల్‌ను సింగరేణి కాలరీస్ సంస్థ జీఎం ను పరిశీలించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కోరటంతో జీఎం కారేపల్లి మండలంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేసిన మాజీ సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవిలను జీఎం అభినందించారు. కమ్యూనిటీ హాల్‌లో వసతుల కల్పనకు సింగరేణి సంస్థ నిధులు కేటాయించాలని జీఎం ను ఇమ్మడి తిరుపతిరావు కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. భాగ్యనగర్‌తండాలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోని వాటర్ ప్లాంట్‌ను జీఎం తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), తొగు శ్రీను, ఎండీ. హనీఫ్, షఫీ, హారు తదితరులు ఉన్నారు.

## సింగరేణికి నీళ్లు తెచ్చే అవకాశాన్ని వదలను

- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్



**టీ మీడియా,ఆగస్టు11,కారేపల్లి :**
సింగరేణి మండలానికి నీళ్లు తీసుకవచ్చే ఏ అవకాశాన్ని వదలనని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఈనెల 15న వైరాలో జరగనున్న సీఎం బహిరంగా సభ కు జనసమీకరణకు ఆదివారం కారేపల్లిలో కార్యకర్తలతో తలారి చంద్రప్రకాశ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ మహాసంకల్పానికి వైరా వేదిక కావటం నియోజకవర్గ ప్రజలకు మంచి అవకాశమన్నారు. సీతారామ రెండు విడుతలో కారేపల్లి మండలంలోని 22 వేల ఎకరాలకు సాగునీరు అందనుందన్నారు. రైతులకు సంకేళ్లు వేసిన గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుబారా చేసిందని ఆరోపించారు. దుబారా లేకుండా నిజమైన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందరు రైతులకు రైతుభరోసా. రుణమాఫీ వస్తుందని అధ్కైర్య పడాల్సిన అవసరం లేదన్నారు.
పార్టీలోదుకాణాలు కుదరవు పార్టీలో పాత, కొత్త అంటూ దుకాణాలు ఇక కుదరని అందరు కలిసికట్టుగా పని చేయాల్సిందే అని ఎమ్మెల్యే ఆదేశించారు. రేణుకా, భట్టీ, పొంగులేటి, తుమ్మల అంటూ భేదాలు చూప వద్దన్నారు. అందరు ప్రజలకోసం, పార్టీ కోసం పని చేయాలన్నారు. పాతలేదు, కొత్త లేదు అందరుకలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. సీఎం సభకు జన సమీకరణ చేసి నాయకులు తమ సత్తా చాటుకోవాలన్నారు. జన సమీకరణ బట్టి వారి పని విధానం తెలుస్తుందన్నారు. సీఎం సభ విజయవంతంలో ప్రతి కార్యకర్తలు ముఖ్యభూమిక పోషించాలన్నారు. ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ ఉపాధ్యక్షులు బొర్ర రాజశేఖర్, పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సౌజన్య, మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల బానోత్ దేవ్లా, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ) అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్,గుగులోత్ శ్రీను, బానోత్ రాంమ్మూర్తి, మల్లెల నాగేశ్వరరావు, సురేందర్‌మనియార్, పెద్దబోయిన ఉమాశంకర్, ఆలోత్ ఈశ్వరీనందరాజ్, దారావత్ వినోద్, గడ్డం వెంకటేశ్వర్లు, దారావత్ భద్రు, గుగులోత్ భీముడు, ఎస్‌కె.గౌసుపాషా, బోడా సెట్‌రాం, హనీఫ్, అజ్మీక నరేష్, మాలోత్ కిషోర్, వాంకుడోత్ గోపాల్, కడారి ఉపేందర్, చాయాదేవి, తాజుద్దీన్, షఫీ, మజీద్ పాషా, సైదులు, వడ్డె అనంతరామయ్య, గమిడి నర్సింహారావు, గుగులోత్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**టీ మీడియా, ఆగస్టు11,పెనుబల్లి:**
మండలం - కె డబ్ల్యూ చౌడవరం గ్రామం - ఛత్తీస్ ఘడ్ నివాసులు గిరిజనులు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదినం సందర్భంగా ఎన్ ఎస్ యూ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు అర్వపల్లి సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ హర్షిత్ మరియు డాక్టర్ చైతు సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ యూ ఐ మండల కార్యదర్శిలు ప్రకాంత్ రెడ్డి ,సాయి గోవర్ధన్ , ప్రశాంత్ ,వంశీ ,హేమంత్ వినయ్, సురేష్ , తేజ , సయ్యద్ సర్దార్ , ఇబ్రహీం నవనీత్ ,దోమ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.